ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

21-4-1963 ఆదివారం

బడ్జెట్‌లో విద్యా పద్దు కేటాయింపుపై సమీక్ష

రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు 63-64 సంవత్సరానికి వ్రాసి పెట్టిన బడ్జెట్ అంచనాలలో విద్యా పద్దుకు చేయబడిన కేటాయింపులు ఆశాజనకంగా వున్నవి కల్గించినై. 1961-62 రాష్ట్ర మొత్తం ఖర్చు 90.64 కోట్లలో విద్యా-క్రీడ 21.28 కోట్లు ఖర్చు పెట్టుట ద్వారా విద్యకు మొత్తం ఖర్చులో 23 శాతం కేటాయింపు జరిగింది 62-63లో 116.01 కోట్ల ఖర్చులను విద్యకు 21.93 కోట్లు, 63-64 అంచనాలలో మొత్తం 118.35 కోట్ల ఖర్చులోను విద్యకు 22.21 కోట్లు కేటాయింపుట ద్వారా 19 శాతం. మాత్రమే విద్యకు కేటాయించి విద్యాభివృద్ధికి తీరనివక్షాన్ని కలుగజేశారు. ప్రతి ఆంధ్ర మహరాష్ట్రుల సంఖ్యలో 2 శాతం మాత్రమే సాధారణ పెంపుదలవున్నది. ఈ పరిస్థితి విద్యా పద్దుకు కేటాయింపులో ప్రతి సంవత్సరం అభివృద్ధి వుంటే కొత్త పథకాలకు ఖర్చు సమంగా సాగుతున్నట్లు వుంటుంది. కాని 63-64 లో విద్యకు చేయబడిన కేటాయింపులు ఇందుకు విరుద్ధంగా వున్నవి. పథకాల 62-63 క్రింటె 1శాతం మాత్రమే అధికంగా కేటాయించడం జరిగింది. ఈ పెరుగుదలకు కారణం వారి కొత్త ఇంక్రిమెంటు పథకం వల్ల అయ్యే ఖర్చు కాబోలు?

ఆర్థిక పరిస్థితిలో సైతము విద్యకు కేటాయించడం న్యాయం. ఇంగ్లండులో కూడా కొత్త పథకాలలో ప్రతి సంవత్సరం విద్యకు చేయబడిన కేటాయింపులలో అభివృద్ధి రేటు పథకానికి ఒక మిలియను పౌండ్లు చొప్పున ఉండాలంటే (రెండవ ప్రపంచ సంగ్రామం) ఈ అభివృద్ధి రేటు 3 శాతానికి 6 1/2 మిలియన్ పౌండ్ల చొప్పున పెరిగింది. కాని రాష్ట్రంలో పెరుగుదల లేకపోగా 62లో విద్యకు చేయబడిన (23 శాతం) కేటాయింపుల మేరకైనా 63-64లో (23) శాతం చేయబడ లేదు.

విద్యా పద్దు క్రింద ఎలిమెంటరీ, సెకండరీ పథకాలకు కేటాయింపు వివరాలు యిచ్చినారు.

	61-62	62-63	63-64
అమ్మెంటరీ విద్య (కోట్లలో)	9-07	9-56	10-301
యూనివర్సిటీ (,,)	5-54	5-69	6-23
కళాశాల (,,)	3-94	3-42	2-38
పాఠశాల (,,)	1-94	2-31	2-85
రికవరీలు (,,)	0-84	0-93	1-05
	21-33	22-24	22-49
రికవరీలుపోను —	0-10	0-28	0-28
నికర మొత్తము —	21-23	21-96	22-21

పాఠశాల విద్యా దశలో మనం పూర్తి చేసిన మూడవ ప్రణాళికా లక్ష్యాలకు ఈ కేటాయింపులు సరిపోవు. వివరంగా పరిశీలిద్దాం.

యూనివర్సిటీల విద్య

ఆంధ్ర పద్దు క్రింద 62-63లో రు 3 41 లక్షలు, 63-64లో రు 39,79 700లు కేటాయించడం వల్ల రు 1,12,17,000 63-64లో తగ్గించడం జరిగింది. ఆంధ్రగంపులో ఉస్మానియా యూనివర్సిటీకి వస్తున్న "హాంజేమన్ పండు" కింద రు 1,10,90,000లు ప్రభుత్వం. పోతే రు 1,27,000లు 63-64 ఉస్మానియా యూనివర్సిటీ విద్యకు నికర ఖర్చు అన్నమాట. ఉస్మానియా యూనివర్సిటీకి వున్నట్లుగానే మిగిలిన యూనివర్సిటీలకు అనగా ఆంధ్ర, (శ్రీ) వెంకటేశ్వర యూనివర్సిటీలకు "హాంజేమన్ పండు" ఏర్పాటు జేసేందుకు 63-64 కేటాయింపులు లేకపోవడమే కొరత. కాగా ఇందుకు ఉస్మానియా గ్రాంటును 63-64 వరకైనా కొనసాగించక పోవడం సమర్థనీయం కాదు. యూనివర్సిటీల కిమ్మన్న సాధారణ పద్దు జాబితా 63-64లో పరిస్థితి అవకరంగా యున్నది. ఈ క్రింది పట్టిక గమనించండి—

రెవిన్యూ ఖర్చులు యూనివర్సిటీలకు గ్రాంటులు

	62-63 రివైజ్ డ్ ఎస్టిమేట్లు		63-64 బడ్జెట్ ఎస్టిమేట్లు	
ఉస్మానియా	రు. 74	51, 800	65, 88, 200	
ఆంధ్ర	16,	30, 600	15, 30, 600	
వెంకటేశ్వర	17,	17, 000	17, 17, 000	

పాఠశాల విద్యా పథకాలకు కేటాయింపులనుండి గ్రాంటులు

	62-63	63-64
ఉస్మానియా	రు. 6, 20, 000	7, 70, 000
(హాంజేమన్ పండు గాక)		
ఆంధ్ర	9, 10, 000	7, 70, 000
వెంకటేశ్వర	8, 00, 000	4, 00, 000

పాఠశాల విద్యా పథకాలకు రు 3 229 లు కేటాయించి మరల యిచ్చుటకే కేటాయింపు ఏమీ చూపలేదు హైదరాబాదులోని నిజాం కాలేజికి గత సం 62-63 లో 12 వేలు అదనంగా కేటాయించడం జరిగింది

గవర్నమెంటు కళాశాలలో పోస్టులను తగ్గించే కార్యక్రమాన్ని గూడ ప్రభుత్వం చేపట్టడం శోచనీయం ఆర్థిక గ్రాంటు నిమిత్తం ఉస్మానియా యూనివర్సిటీ ఉస్మానియా కళాశాల విద్యార్థి వృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి గల "శ్రద్ధ" తేటతెల్లమౌతుంది

రాష్ట్రంలో నున్న మూడింటితోడు మరొక యూనివర్సిటీని స్థాపించేదుకు మూడవ ప్రణాళికలో పథకం వేసుకున్నాం. అలూ లేదు, చూలూ లేదు కొడుకు పేరు..... అన్నట్లు, ఈ వాల్లవ యూనివర్సిటీని ఓరుగల్లు కేంద్రంగా కాకతీయ యూనివర్సిటీగా స్థాపించాలని కొందరు గుంటూరుజిల్లా కేంద్రంగా బాపట్ల యూనివర్సిటీగా పేర్కొనుచున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నిధులు కొరకు ఆంధ్ర

శ్రీనాథ కవి సార్వభౌముని ప్రతిభా సంపత్తి

(క్రిందటి ఆదివారం సంచిక తరువాయి)

కావ్యము పూడికి పూర్వము గొప్ప పాండిత్యము గలదని అది శాశి పట్టణమునకు సమానమని శ్రీనాథుడు ఈ విధముగా వర్ణించినాడు:

"పీఠులు దివ్యలింగములు, విమలు
నాయుడు కర్ణిపోతరా
జారయ భైరవుడు తుహినా
దిపుడు యంకము. నిర్మలాంబువై
కేరెడు గంగధార మడు గే మడి
కరిక యన్ని భంగులం
గారె మపూడి పట్టణము శాశి
సుమీ కనుగొన్న వారికిన"

ఇకపోతే ఈ కావ్యము వల్ల ఆనాటి ఆచార వ్యవహారములు లక్షణములు ప్రజల జీవిత గమనము మొదలగునవి కవి అక్కడక్కడా వర్ణించినాడు ఆనాడు వేశ్యలనిన ప్రీతి. వేశ్యను పోషించుట ఒక కళగా భావించెడివారు బాలచందుడు అంత వీరుడై నా వేశ్యా లోలుడై భార్యను మరచి ఉండుట ఈ కథలో వర్ణించ బడినది బాలచందుడు పెండ్లి యైన చాలా సంవత్సరముల పిదప అతడు తారింటికి వెళ్ళి ఒకరోజున భార్య మాంచాలను చూడదలచినాడు. అప్పుడు మాంచాలను చెలికి లెలు ఏ విధంగా ఆభరణాలతో తీర్చిదిద్దారో కవి చెప్పుచున్నాడు.

"సంపెంగి తైలంబు పయ్యన దెచ్చి
మగువకు తలయంటి మంచి గంధమున
అటకవి రాచిరి ఆ మా వెపోవ
బంగారు బిందెల వన్నీరు దెచ్చి
స్నాన మాడించిరి సంతసంబొప్ప
తడి తీర్చిరప్పుడు తగిన వస్త్రమున
ఒకపాటి వసనంబు నొప్పుగా గట్టి
గురు హేమ పీఠిపై కూర్చిండబెట్టి.

* * *

దీర్ఘమైనునువులె తిరివ వెరులు
కూర్చి నున్నగ దువ్వి కొప్పు గీలించి
బంగారువూ చెర్లు బాగుగా జుట్టి
సుదను కుంతము నరి మంచి పాపటను

* * *

పాపట కిరువంక భానిల్ల నిలివి
నూడిక్య హాటక మటులింబ మొకటి

* * *

బొమల రెండికి సుధ్య పొందికగాను
కస్తూరి బిందువు ఘటన గావించి
తిలపేమ మనుముల తీరులగేరు
ముక్కున మౌక్తికపు ముంగర నిలివి
చంద్ర ఖండముల పాటికి వచ్చు

* * *

ముత్యాల కుచ్చులు మురుగొలి వేళ్లు
జవిరలు కుంచెండు జాగొప్ప బెట్టి

* * *

చక్కన రసించు దమ్ములపైన
బంగారు పువ్వుల పట్టు కంచుకము
గూఢంబుగా ముడి గొబ్బున వేసి
ముత్యాల రత్నాల మురిపెంపు పేర్లు
పతకాలు పగడాలు బన్నసరాలు
వక్షస్థలమున వరుసగా వేసి

* * *

శృంగారం మొనరించి చెలగి మాంచాల"

ఇన్ని రకముల ఆభరణములతో బాలచందుని మొదకు పంపుటకు చెలికి లెలు శృంగారము చేసినారు. ఈనాడు స్త్రీ ఇన్ని రకములైన ఆభరణాలు అలంకరించుట ఎరుగము. భర్త యొద్దకు పంపునప్పుడు ఒక స్త్రీ యొక్క సిగ్గు, పలవు అన్ని కూడ కళామయముగా వర్ణిస్తూ రసపుష్టిని కలిగించాయి ఇటువంటి వీరగాథలకు సమాజములో స్థానము లేకుండా పోయినది. నేడు ఈ వీరగాథలు పఠించే వాళ్ళులే లేకపోయిరి. వీటిని విందుగా వినాలన్నా ఆనందించాలన్నా ఈ కథా గాయకులు నేడు లేకపోయారు ఎవరి పృష్ఠలు వారు చేసుకొనుటకు ఆనాడు ఎక్కువ అవకాశము కల్గియుండి తీరిక సమయములల్లో ఇటువంటి వినోద గాథలను వినడానికి కుతూహలము చెందెడివారు. వీర కరుణ రసాలతో నిండి యున్న ఈ గాథ ఎల్లప్పుడు వల్లించ చుండవలసి యున్నది ఏజాతి చూచినా ఒక్కొక్క జాతిలో ఒక్కొక్క వీరగాథ గలదనుటకు ఇదే నిదర్శనము. ఆంధ్రుల పౌరుషము వీరత్వము అన్నియు తెలిపే ఇటువంటి గాథలు వినాలన్నా కథాలన్నా ఉత్సాహం కలిగినుంది. పల్నాటి వీరచరిత్ర ఒక ఖండ కావ్యముగా తయారుచేసి పలువురు చదువరులకు చదువుకొనుట కవకాశము కల్పించిన మహాకవుల జీవితాలు కూడ ఒక నవతరంలా ఎల్లప్పుడూ విలసిల్లక తప్పదు. ఆంధ్ర సాహిత్యములో గొప్ప పఠనీయమైన కవి శ్రీనాథుడైనాడో పల్నాటి చరిత్ర కూడ అటువంటి గ్రంథమని తెలుగు సాహిత్య నిధులలో పేరెన్నికయైనది ఈ పద కావ్యము ఈ విధముగా కుపముగా వివరించినన్నా చదివి ఆనందించ వలసిన బాధ్యత ప్రతి ఆంధ్రునిపై నా ఉన్నదనుటకు రుజువులేని సంకోచము లేదు చరిత్ర గమనాన్ని ఒక్కసారి వెనుకకు తిరిగి చూచి ఆనాటి జీవిత గమనాన్ని పరిశీలన రసాస్వాదనముగా వర్ణించి వాస్తవపడినది చూడత్రి. ఒక కావ్యము ముగ్ధ ఇంత చిన్న రసము కలుగజేయ మయము ధన్య సాధు ములు అన్ని ఇకము. కావ్యంబడిన ఈ మహా కావ్యము ఉత్కృష్ట గ్రంథమాలా పల్నాటి వీర చరిత్ర.

శ్రీనాథునిచే రచించ బడిన ఎ మిలికలు తిరుగకూ ఎన్నో పవిత్ర స్థానములను చుట్టుముట్టి వచ్చు చుండును గోదావరి యొక్క పాళిత్యము ఈ విధముగా శ్రీనాథు చే కావ్యములలో చెప్ప బడినది

సీ॥ త్యంబకాచల శిఖాగ్ర బునం
దురయించి
పొదలి యార్యావ రధూమి దలసి
మలగిదండకవనీ మధ్య భాగమునసా
ప్రసన్నప్రవాచాల పర్వ మొరసి
పట్టిన శ్రీ విరభద్రుడు సేవించి
తిల పోమనాథు ముందిరము డాసి
యేచి యనంత లోకేశ్వరు స్థానంబు
రుదర్శి పాదములపై దోగినాగ
కోటి నల్లికు కోమలాంఘ్రులకు
మొక్కి
కుండలాముఖ తీర్థంబు గుస్నగించి
ధీరు మండలి డావల బెట్టికొనుచు
గౌతమి గంగలనవాహ్ని గౌగలి చె
అందువలనే గోదావరి నదిలో
స్నానము చేసిన యెడల సమస్త దరి
ద్రములు పోయి సుఖ చుదురని మన
పురాణుల ఆదేశము.

శ్రీనాథుడు బహు దేశ పాద సంచారి. ప్రకృతి సౌందర్యుడు బహు రాజ సందర్శనుడు ప్రతి పాత్రము తిరిగి యున్నప్పుడు ప్రతి రాజున గురించి. ప్రతి పాత్రమును గురించియు కవిత్వము అల్లినాడు ఎల్లాటి సీమలో తను సందర్శించినప్పుడు అచట ప్రజల జీవిత పరిస్థితులను ఈ విధముగా వర్ణించుటకు తనకు సరియైన సత్కార్యము లభించక పోవుటయే:

"గుడిమీద కోతి చేతను
గుడిలోపలి సంపివారి కోడలిచేతన్
వడివీథి లంజ చేతను
వడిగొన్నల యోరుగాలి వణగిరి
సుమ్మీ!

జొన్నకలి జొన్నయంబలి
జొన్నన్నము జొన్నపిసరు జొన్నలె
తప్పన్
వన్నన్నము సున్నసుమీ
వన్నగ పల్లాటిసీమ వ్రజలంద
అకున్!

చిన్న చిన్నరాళు చిల్లరదేవుళ్లు
వాగులు వరాళు వావరాళు
సజ్జ జొన్న కూళ్ళు సర్వంబుబలువు
దెళ్ళు

పల్లెలాటిసీమ పల్లెటూళ్లు-
రసికుడు పోడు పల్నా
డెరగంగా రంభయైన పిసికులె వడకున్
పసిడికుడైన దున్నును
కుసుమసుగంధుడైన జొన్నకూడే
కడుచున్"

పల్నాటి సీమలో ఆనాడు జరుగు చేయుట యే తమ వృత్తిగా పెట్టుకున్న సాలీలు, పద్మసాలీలు మొదలగు వారందరు చేనేత వృత్తిలో ప్రసిద్ధి గాంచిరి.

జీవితము ఎంత రసవత్తరముగా గడిపినా, ఎన్ని విరుదులు అందుకొనినా, ఎన్ని మన్నలను పొందినా శ్రీనాథుని అంత్య జీవితము విషాద సముద్రములో మునిగినదై నది. తరుచుగా ప్రకృతి ని ఆరాధిస్తూ లాలించి పాలించి తన కవిత్వములో అమృతధారలను గురిపించే కవికి అంత్య జీవితము విషాదాంతముగా మరుగుట చాలమంది కవి జీవితాలలో మనము కానవచ్చు. కాని మానవ హృదయానికి చేతనం కల్పించి తన కవితా పాటవముతో రసాద్భుత నన్ని వేళలలో ముంచివేసి యశస్సం దర్శిలు అందుకున్న కవులు అరుదు. శ్రీనాథుడు మొట్ట మొదటగా ఎంత రాజాదరణ గౌరవము మన్నలు, కీర్తి పొందగలిగినా అంత్య జీవితము దుఃఖసముద్రములో ముంచివేసి తిన డానికి తిండి, ఆదరణకు "నా" అన్న వారు లేకపోవుటకు పరిస్థితి తన పై కక్ష వహించినదని భావించినాడు. ఊహా జనితముగా తన కవిత్వములో సృష్టించిన సత్యము అంత్య జీవితంలో ఆ మహాకవిని పోషించగలిగినది. వాగర్థ మతికుని పొలము దున్నుట అతని అంత్య జీవిత విశేషము కవిత్వము వ్రాయుట విడచి, తినుటకు తిండి లేక పోవుటవల్ల "బొడ్డుపల్లి"లో వ్యవసాయము చేయుచూ ఈ క్రింది పద్యమున అతని అంత్య కవితా పటిమను నిరూపించు కుంటూ, కన్నిటి ధారను విడుస్తూ ఆ క్షేత్రంలో పైరులను మొలకింప చేసాడు.

సీ॥ "కవిరాజు కంఠంబు గోగిలించెను
గదా
పురవీది నెదురెండ పొగడ దండ
సార్వభౌముని భుజా స్తంభ మెక్కెను
గదా
పసర బాకీటనుండు నల్లగుండు
ఆంధ్ర నైషధకర్త యంఘ్రి
యుగ్మంబున
దగిలి యుండెను గదా నిగళ
యుగము
వీరభద్రారెడి విద్యాంబుముంజేత
వియ్యమందెను గదా వెదురు
గొడియ
గీ॥ కృష్ణ వేణమ్ము కొనిపోయె నింత ఫలము
నీల విలాతులు తినిపోయె నిలలు
పెసలు
లోడు వల్లెను గొడెటి మోపరోరి
నెట్లు చెల్లింతు డంకంబు లేదు
సూర్లు"

అని విచారిస్తూ అంత్య జీవితాన్ని కడు దుఃఖముతో గడిపినాడు.

ఎన్నో పులు వారిపోయినా కవి హృదయము అతని భావాలు ఎల్లప్పుడూ వెన్ భావాలతో సమాజంలో వెన్నెల రాత్రుల్లో తేలియాడుతూ ఉంటాయి. కవిని వ్యక్తిగతంగా చూడక పోయినా, అతని యొక్క రచనల ద్వారా మధురరసాన్ని ఆస్వాదించుకొనుట. చరిత్ర ఎంత దొర్లుకు పోయినా, విశ్వసంచములో ఎన్ని యుగాలు మారిపోయినా ఈ నాడు రామాయణ మహాభారతములలో ఉన్నటు వంటి పవిత్ర ఆదేశాలను పూజ్య నీయముగా భావించి మహా గ్రంథాలుగా స్వీకరించు చున్నాము. మా వు డు సమాజములో పుట్టి పెరిగి సంచరించవలసిన విధులు. సోదర భావము మాతృ భావము పితృభావము అన్యోన్యత పరస్పరానురాగము అన్ని ఏ విధంగా అలవరచు కోవాలో గ్రంథాల ద్వారా కవులు వివరిస్తూ సమాజమునకు పూజ్య నీయులైనవారు. అంతేగాక కావ్యములో అమృత పాత్రయైనటువంటి చిత్రము ఉండుటవల్ల సత్పవర్తనలు సత్యశీలము అన్ని బాగుగా వివరించుట వల్ల ఈనాడు మనము ఈ గ్రంథములను చదివిన కొద్దీ చదువ వలెనని ఉవ్విళూరు చున్నాము శ్రీనాథుడు రచించిన గ్రంథములు కూడ అటువంటి అగుటవల్ల వేలు ఈనాడు మనం అ కవిత్వ విలువను గ్రహించి అవేక సత్యాంశములు చదువుతూ ఆనంద పరవశులగుచున్నాము సహజ. సరళ, సత్యము మార్గములద్వారా కవిత్వమును వారాళముగా కురిపించి ఆంధ్రభాషాపటిమకు చక్కటి శృంగార రసోత్తేజక శక్తి కల్పించి నాడు వేదములన్నింటిని చక్కగా పఠించి సి గూఢ మైన కొన్ని భావాలను ఆంధ్రములోనికి తెనిగించిన మహా ద్వాసుడు ఈశ్వరార్చన నొనరించిన గొప్ప కళాతపస్వి లేయి అనుక సగలనక కష్టములకు తల వంచి అహోగాత్రులు వారాంబికు దాసులై అనుభూతిగా ఒక మహోజ్వలమైన దారిని చూపి చరిత్రార్థుడైనాడు కవిత్వంలో రసలీలలలో. భావగంభీరములో శ్రీనాథునికి శ్రీనాథుడేగాటి పరిపుష్టమైన సాయినిలేరి పద్యారాములుగా శృంగారమును వర్ణించిన మేటి కవి అటువంటి రసానుభూతిగల కావ్యాలుగాని గ్రంథాలుగాని వినిచిన, చక్కటిభాష పెంపు సొంపు పవిత్రత్వము అన్నీ అలిస్తాయి కవి, రసికుడు ప్రకృతియొక్క లాలనా పాలన అతనిని బంధించి అమృత వర్షంలో రసోద్యానాన్ని కురిపించి ఆనాటి చరితను తాను బ్రాయించు కుంది. ఊళ్ళ పేర్లు, రాజుల పేర్లు, తటాకముల పేర్లు తీర్థస్థానాలు ప్రకృతి వర్ణనము స్త్రీ వర్ణనము అంతే ఆయా సందర్భాల్లో జరిగిన సన్నివేశాలు, సంఘర్షణలు అన్నీ జాతి జీవనం కళ్ళకు కట్టేటట్లు వర్ణించి వేశాడు ఈ కవిశిరోమణి సన్నిటి జల్లులలో మేళవించిన సాహిత్యము పాఠకుల హృదయాల్ని తడిపి చల్లగాలులలో తీసివచ్చి చిమట విందు గొలిపి సింపగల సామర్థ్యతకలిగియ శ్రీనాథుని లోనే మూ గ భరించినది. అంత సాహిత్య ప్రక్రియ గలిగిన శ్రీనాథుడు ఎద్దులతోలుండా బాగలివడిపించి పంటను పండించి, ప్రకృతి మాతతో తనదుఃఖమును వెల బోసుకొని, తన్నాదరించు వారు లేకపోవుటచే అనేక బాధలు అనుభవిస్తూ అంతిమదశలో ఈ విధంగా తనదుఃఖాన్ని వెలబోసు కొన్నాడు ఆ కవి సార్వభౌముడు

సీ॥ శాశిశా విశ్వేశు గలిపెవీరాచెడి
రత్నాంబరంబు లే రాయుండిచ్చు
గె లానగిరిం బండె మైలారు
విభుడేగి
దినవెచ్చ మేరాళ దీర్ఘకందు
రంధర గూడెం దెనుంగు రాయ
రాహుతుండు
కస్తూరి కేరాజు ప్రస్తుతింతు
స్వర్గిమ్ము డయ్యె విస్వామంత్రి
మటి హేమ
పాత్రాన్న మెవ్వని పంక్తిగలదు
గీ॥ భాస్కరుడుమున్నె దేవుని పాలికరిగె
కలియుగంబున నిరు నుండ గష్ట
మనుచు
దివిజ కవివరు గుండియల్ దిగు
రనంగ
నరుగుచున్నాడు శ్రీ నాథు డమరిపురికి"

శ్రీనాథుని జీవితము ఈ విధముగా అంత్యమొందినది. ఇన్ని రకములైన అతని కావ్యాలు ఇంత పెద్ద కవికి సంభవించ వలెనా?

ఈ మహాకవి రచించిన కావ్యములు వరుసగా శృంగారనైషధము, దమయంతి విజయము, క్రీడాభిరామము భీమ ఖండము. శాశి ఖండము, శాలివాహన సప్తశతి హరవిలాసము, శివరాత్రి మాహాత్మ్యము పలనాటి వీర చరిత్ర, పండితారాధ్య చరిత్రము మానసోల్లాసము. నందనందన చరిత్ర (కాశీఖండము) అను పేరు గ్రంథములు గలవు. ఇందు ప్రతిగ్రంథము నందును చక్కటి రసానీతి, మధురమైన భాష శృంగారమైన పదగుంఫనము సీసపద్యములతో నిండిన సాహిత్యభాగరము కలిగియుండి పాఠకుని హృదయాన్ని కుళ్లుమనిపిసాయి. వీరత్వములో వీరత్వము, కరుణత్వములో కరుణారసము, ఉప్పలాడించే సాహితీరసపరవశబంధురముతైన పద్యములు అన్నీ అన్ని విధములుగా పాఠకుని హృదయాన్ని కుప్పించి నేస్తాయి. శ్రీనాథుడు ఇంతపాహిత్య సంపద దొర్లించి, వేద వేదాంగములలోని నిగూఢమైన భావాలను వ్యక్తీకరించి భాషామల్లికి అహోగాత్రులు సేవసేసి, కవిశేషుడుగా, శాస్త్రాధికుడుగా, పొందర్యపాలకుడుగా తత్వవేత్తగా, వివిధవ్యక్తిత్వాలతో రాణించిన గొప్ప కవిశ్వరుడు. ఆంధ్ర ప్రబంధ సాహిత్యానికి గొప్ప దేవతనిసి కవిపుంగవుడు. కృత్యాకృత్యములు మనమ్మునకు చక్కగా అమర్చియ్యటట్లు శృంగారరసమున వెదజల్లినాడు త్రిలింగదేశమునకు గణనీయమైన సేవచేసి, ఆంధ్ర భారతికి వన్నెలుతిప్పి ఒక గొప్పకవిగా రాణించిన శ్రీనాథుని సాహితీసౌరభాలు ఎల్లప్పుడు పదిని ఆనందించి, శృంగారరసమును అనుభవించి ప్రకటపా పద్యపాదములు సమర్పించ వలసిన కావ్యాలు ప్రతి ఆంధ్రునిపై నా ఉన్నవి. అప్పుడే ఆంధ్ర భాష యొక్క యశస్సు దేదీప్యమానమై విలసిల్లుతుంది.

అంగరక్షః

మన గుండెను కాపాడు కోటం ఎలా?

మూసిన పిడికిలి ప్రమాణంలోఉండే మన గుండె మన శరీరానికి ప్రధానాలంటిది. మన గుండె కొట్టు కున్నంతకాలమే మనం జీవించి ఉంటాం. గుండె కొట్టుకోటం జీవానికికల కొండ గుర్తులలో ముఖ్యమైనది.

హృదయం ఒక మోటారులాంటిది మోటారు పనిచేసినంతసేపే పరుగు తీరుగుతుంది: కారు నడుస్తుంది; నిన్నమా బొమ్మలు పడతాయి అది ఆగిపోతే ఈ పలితాలుకూడా ఆగి పోతాయి గుండె ఒక పంపులాంటిది. అది రక్తాన్ని తోడుకుని పంపిణీచేసే పంపు రక్తాన్ని శరీరానికి అందటికి సరఫరాచేయటం కోసం హృదయం బలమైనకండరాలతో తయారుచేయబడింది ఈ కండరాలు ఎప్పారినప్పుడు శరీరంలోనుంచీ వాని వ్యాపకోశాలలోనుంచిగానీ రక్తం హృదయంలోకి వస్తుంది. ఇది ముడుచుకున్నప్పుడు రక్తనాళాలలోకి రక్తం ఎక్కువ బలంతో విసరబడుతుంది ఈ కార్యాన్ని నిర్వర్తించటానికి హృదయం రొమ్ము కుహరంలో రెండు వ్యాపకోశాలమధ్య కొంచెం ఎడమ వైపుగా అమరి ఉన్నది గుండె కాయ మటూ "పెరికార్డియం" అనే రెండు మడతలపొరఉన్నది ఈపొరలో ఉండే ద్రవం సంకోచవ్యాకోచాలకు గురయ్యే గుండెనురక్షిస్తుంది.

హృదయం నిర్మాణంలో కండరాలే ముఖ్యమైనభాగం ఈ కండరాలు మన చెప్పుచేతలలోఉండవు కాబట్టి వీటిని "అనియంత్రిత పేశికండరాలు" అంటారు ఇది హృదయ కోశాన్ని వాలుగుభాగాలు చేసాయి పై రెండుభాగాలూ; రక్తాలు క్రిందిని రెండూ జఠరికలు కర్ణికలు కుడిజఠరికకూ మధ్యద్వారానికి కవాటాలుంటాయి అలాగే ఎడమవైపుకూడా వీటివల్ల రక్తం పైనుంచి కిందికి ప్రవహిస్తుందికానీ క్రిందినుంచి పైకిపోలేదు కొన్ని కవాటాల వ్యాధులలో రక్తం కొద్దిగా క్రిందినుంచి పైకిపోవటం కద్దు. హృదయంలో కడివైపు చెడురక్తమూ ఎడమవైపు మంచిరక్తమూ ఉంటుంది

గుండె సంకోచవ్యాకోచాలచేగుండె కొట్టుకోటం అటాం. దీనివల్ల "లబ్ డుప్" అనే శబ్దాలు ఉత్పత్తి అవుతాయి. గుండె శబ్దాలలో మార్పులూ విపరీత శబ్దాలూ గుండె జబ్బును సూచిస్తాయి వీటిని డాక్టర్లు స్టెతోస్కోపుద్వారా విశేషంగతి మన కందరికీ తెలిసిందేగా?

వైద్య శాస్త్రజ్ఞులుమరికొన్ని ఉపకరణాలు యంత్ర క్రమాంపాలగూడు దీని పరీక్షకు స్టెతోస్కోపూ, బ్లడ్ ప్రెషర్ పరికరమూ ఎలెక్ట్రోకార్డియోగ్రాఫి ఎక్స్ రేలూపగే రాలను కనుక్కు న్నాడు కాని కవికువాగడు వర్ణించే హృదయమూ ప్రేయసీ ప్రియులు ఊహించుకునే హృదయమూ ఇటువంటిది కాదు: ప్రియుల హృదయాలు ఇందదనస్సు రంగులూ వెమలిపింఛపు అందాలూ కోకిలారావాల మధురస్వాలూ నింపుకున్న నందనవనాలు; ప్రేమసీమలు ప్రేమ లోతులను కొలిచిచూసే సాధనాలను వైద్య శాస్త్రజ్ఞులు ఇంకాకనిపెట్టలేదు!

నాగరికత పెరిగేకొద్దీ గుండెజబ్బులు ఎక్కువవుతున్నాయేమో? లేక పోతే పూర్వం అజ్ఞాతంగాఉండిన హృదోగాలమగురించి ప్రజలూ, వైద్యులూ ఎక్కువ శ్రద్ధహిస్తున్నారేమో?.... "హార్ట్ ఫెయిల్" అయి మరణించారన్న వార్తలు రోజూ పేపర్లలో చూస్తూ ఉండేవే ఈ గుండె జబ్బులలో కొన్ని నిరోధించటానికి వీలుకాకపోయినప్పటికీ కొన్నింటినైనా నిరోధించుకోవచ్చు ఈవిషయంలో మనం కొన్ని వివరాలు తెలుసుకోటం శ్రేయస్కరం.

1. మనం నాగరికతలో తరచు చదివే గుండెజబ్బు మరణాలన్నీ హృదోగంవల్ల సంభవించేవి అనుకోటంపొరబాటు. "హార్ట్ ఫెయిల్" మరణించారనేవారికి మరణాలన్నింటికీ చిటచివరికారణం గుండె ఆగిపోటమే అనేవిషయం తెలిదు. వాతావరణాలన్నింటిని గుండెజబ్బులుగా పరిగణించటం పామరజనానికి పరిపాటిఅయి పోయింది. నిజానికి ఊపిరాడక బహు కొద్దిమందిమాత్రమే హృదోగులని పరిజ్ఞులు గుర్తించాలి.

2. గుండెజబ్బునకు సూచినే ముఖ్య లక్షణాలు: ఆయాసం, కాళ్ళువాపులు జలోదరం, గుండెదడ దగ్గు వేళ్ళ కొనలవాపులు. పెదవులూ వ్రేళ్ళూ నీలిరంగుదాల్చటం వగైరాలు. ఈ లక్షణాలు అనేకరకాల వ్యాధులలో దర్శనమిస్తాయి. కాబట్టి ఇలాంటి లక్షణాలు కొడసూపగానే వైద్యసలహా పొంది మొదటి విషయం వివాహాలకు దగ్గరి సంబంధాలు—ముఖ్యంగా మేనరికాలు మానటం శ్రేయస్కరం ఇలాంటి వివాహాలవల్ల అంగ వైకల్యాలు వచ్చే అవకాశం ఉన్నది. రెండవ విషయం పసాయిలాంటి ముఖ్యవ్యాధులు కల భార్యా భర్తలు పవుండ్ల చికిత్స పొందకుండా సంతానాన్ని పొంద కూడదు.

3 కాళ్ళలో కల మూపే అనుభవం, గుండెదడ వగైరాలకు విశ్రాంతి చాలా అవసరం. చదువుసంధ్యలు ఆటపాటలు గుండెకు ఎక్కువ పని కలిగించి బాధ కలిగించే టట్లైతే వీటిని పూర్తిగా మానివేయాలి. హృదయం నిర్మాణంలోని దోషాలకు విశ్రాంతి అవసరమైనప్పుడు మూలంగా స్వస్థత పొందే అవకాశం ఉన్నది.

4 తరిఫీదుపొందని గ్రామవైద్యులు తీవ్రమైన గుండెజబ్బుకల రోగులకు విటమిను ఇంజక్షన్లిస్తూ నెలలూ, సంవత్సరాలూ గడపటంవల్ల వారు తీరని అపకారంచేస్తున్నారన్నమాట ఇలాంటి కేసులన్నీ వారు అరితేరిన వైద్యుల చేతుల్లో వదలిపెట్టటం ఉత్తమమైనది.

డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

5. గుండెదడా, లొమ్ము ఎడమ పార్శ్వాల నొప్పి సంభవిస్తే గుండె జబ్బే అనుకోటం పొరబాటు బలహీనత రక్తహీనత వగైరా సామాన్య వ్యాధులలో గుండెదడ తరచూ సంభవిస్తుంటుంది. హృదయం పై భాగంలో లొమ్ము పోటు వస్తే దానికి హృదోగం కారణం కాదని చాలా మంది సుప్రసిద్ధ హృదయ వైద్యుల అభిప్రాయం కాబట్టి అనవసరంగా భయపడ వలసిన పనిలేదు

6. గుండె జబ్బులు అనేక రకాలు వీటికి కారణాలు కూడా అనేకం ఉన్నాయి ఒక్కొక్క వయస్సులో ఒక్కొక్క కారణం ప్రస్ఫుటంగా గోచరిస్తుంటుంది నిన్న వయసులో సంభవించే గుండె జబ్బులు చాలా సరళమనిచారణ్యగా ఉంటాయి. వీటివిషయంలో కూడా జీవితం కొంత వరకూ సుఖప్రదం చేయటానికి వైద్య చికిత్స ప్రాముఖ్యత వహిస్తున్నది.

7, పాపాయి పుట్టుకతోనే గిలి రంగుగా పుట్టి వ్రేళ్ళ కొనలు ఉప్పి (క్లబ్బింగ్) ఉండటం అరుదుగా సంభవిస్తుంది పాధారణంగా సంక్రమిత హృదోగం బాల్యంలోనో, యవ్వనంలోనో తన లక్షణాలను ప్రదర్శిస్తూ తల సూపుతుంది. ఈ వ్యాధులు రాకుండా నిరోధించటం కొంత వరకూ తల్లిదండ్రుల చేతుల్లో ఉన్నది. మొట్ట

[మిగతా రేపటి పేజీలో]

ఎవరీవిడ?

(నిన్న పేజీ తరువాయి)

నియ్యి మరివమ్ము.... తరవాత నీ ఇష్టం వచ్చినన్ని అభిప్రాయాలు వెదజలు మా హెడ్ మాస్టరుని గురించి" అంది సుమతి.

"చూసావా నీకన్నింటికీ తొందర అన్నట్టుగా కొంచెంగా చూసాడు జానకిరాం ప్రమీలవంక.

"పాపం అయన అక్కడికీ అడిగారు.... చాలా ఎక్కువగా ఉందా? అనలేమిటి జబ్బులని...." అంది ప్రమీల.

"వదో చెలిగాం వచ్చిందని అనుకుంటున్నటున్నారుకదూ ఆ విడ" అన్నాడు రామమూర్తి.

"ఉహూం! చెలిగ్రాంకాదు ఉత్తరమే.... బాళ్ళ బాన్నగార్కి మలేరియావస్తూ ఉంటుందట. కాలారోజులయింది చూసి ధ్యానగా ఉంది. వీలు చూచుకుని ఒకసారి వచ్చి వెళ్ళమని బ్రాశారట" అంది సుమతి.

"చూశారా! అన్నట్టు కొంచెంగా కనుచూపులు పైకి లేపి ఏడిపిస్తున్నటుగా చూశాడు జానకిరాం ప్రమీలవంక.

"మరకథేం.... అయితే వ్రాశారు. కథా వీలు చూచుకుమ్మని.... మరొక్క రెండు రోజులాగి వెళ్ళినా ప్రమాదం ఏమీ లేదుకదా అంటారు హెడ్మాస్టరు" అంది ప్రమీల.

"పాపం తండ్రిని చూడాలని చాలా ధ్యాసపోయి ఉండేమో ఆవిడికి" అంది ప్రమీల సత్య వతి మీద సానుభూతి చూపుతూ.

"అవునమ్మకోండి.... ఒకసారి ఉద్యోగం చెస్తున్నప్పుడు ఏడుగురు కాపాలంచేసే ఆడుగు నిలవు ఒక్కొక్కవాడు దొరకడం కష్టం కదూ" అన్నాడు రామమూర్తి.

"అదే.... రేపటిమంచి మా ప్రమీల కూడ ఇవాళ్ళవాకు క్లినిక్‌కు వెళ్ళాలని ఉంది స్కూలుకి రానాం అని ఒక చీటీ వ్రాసివేసి వెళ్ళిపోతుంది....పంప్రమీలా అంది సవ్వుతూసుమతి. "ఉహూం! అలా రాయను. "దయచేసి మాసుమతికికూడ చెలివిచ్చి పంపండి మేమిద్దరం కలిసి వెళతాం పరదాగా" అని వ్రాస్తాను. అంది ప్రమీల నీరను తిప్పిపోడుతూ.

రామమూర్తి జానకిరాం ఒకరివంక ఒకరు చూచుకుని చిన్నగా సవ్వుతున్నారు.

ఆ ఇతంకీ....పూర్తిగా శాలివ్వలేదే.... తర్వాతేమైందో కూడ తెప్పేసెయ్" అంది ప్రమీల సత్యవతి సెలవు గుర్తుచేస్తూ.

"సరీ చెప్పని సేగా సవ్వు.... టుంది. హెడ్ మాస్టరుతో" మీ గారికి ఇలాజబ్బుచేసే మీకు ఉండేది వా ఆత్మత"అని, అయ్యో ఇచ్చుకోలేదు.... మరొక్కసారి చిన్న చానివినేని ఉద్యోగం చేరాక మా బాన్నగార్కి రెండుపార్లు చాలాజబ్బుగా ఉందనీ ప్రస్థుతంనీ చేను స్కూలులోఉండగా (గ్రాములు వల్పాయి....నీ ఆత్మత లేమకోలేక పాడు "అన్నారాయ ఆగింది ఒక్కక్షణం సుమతి

"ఇంతకీ ఒప్పుకున్నారా ఆవిడ రోజుల వరకూ ఆగడానికి" ప్రమీల.

"ఇంకాఎక్కడా! వినుచానితో ఊరు కుందమ కున్నా వేమో!.... మా బాన్నగార్కి ఒక్కదాన్నే ఇక్కడ మీరు చాలామంది ఉండి ఉన్నారు అంది.

"అనేమిటి.... అదేంమాట" అ రామమూర్తి. "ఆవిడ ప్రత్యేకం సురి....చాలికి హెడ్ మాస్టరు అన్నారూ" నీకింకా ఒకళ్ళిద్దర్లు లున్నారనటు గుర్తు.... నేనూ మా బాన్నగార్కి....నా మాట వరిగా అర్థంకేమకోవడంలేదన్న

"అయితే వాగ్వివాదం ఆపాగిందన్నమాట" అన్నాడు మూర్తి కుతూహలకరగా.

"సవ్వు తిరుపాటుగావిటు వాన్నన్నమాటఇదంతా శాలా అంది ప్రమీల సవ్వుతూ.

"ఆ....ఆ.... వాకిట వేరేవేళ ఒక టీచరుసెలవు మరో వాలుగ పొడిగించింది. ఆ కాపులను కు అంట గట్టడానికి హెడ్మాస్టరు పిలిచారు. మేమూటాడుకుంటు ఆవిడ సుడిగాలిలా ప్రవేశించి

"ప్రవేశించి దుర్వారంగా తెప్పేసుకుంది అంతేకాచివరికి అంది ప్రమీల అసంపూర్తి కథ చెపినట్లుగా.

"నీరొచ్చెదిరిగి చేతిలో అసలుకథ సవ్వుతేనేమంత చేరడంతోను, సత్యవతిగారు వెళ్ళడంతోను మొదలపుకుర ఏమయింది" అంది సుమతి వ

(సశేషం)